విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

ఓటు హక్కు వినియోగంతో సుపరిపాలన
జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర-భీమవరం: ఓటు హక్కు వినియోగంతో సుపరిపాలన సాధ్యమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. గురువారం స్థానిక బివి రాజు కళాశాలలో రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఓటు హక్కు అవగాహన పై ఏర్పాటు చేసిన రంగవల్లులు విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం బీవీరాజ్ కళాశాల ప్రధాన ద్వారం నుండి ఆడిటోరియం వరకు పెద్ద ఎత్తున విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజలులతో నిర్వహించిన ర్యాలీలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు పాల్గొన్నారు. అనంతరం కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జ్యోతి ప్రజ్వలన చేసే ప్రారంభించారు. జాగృతి టీమ్ ఎలక్షన్ థీమ్, జె లాస్య టీం జయహో, ఉదయ్ టీ ఇండియా వాలే నృత్య ప్రదర్శనలు ఆహూతలను విశేషంగా ఆకట్టుకున్నాయి. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు హక్కు వినియోగంపై సందేశాన్ని వర్చువల్ గా అందరూ తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించడం ద్వారా వారు కోరిన పరిపాలనను పొందవచ్చునన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందడంతో పాటు, వినియోగించుకోవడం కూడా అంతే ముఖ్యమన్నారు. భీమవరం ఆర్డీవో కే శ్రీనివాసులు రాజు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని కోరారు. ఓటు హక్కును స్వతంత్రంగా వినియోగించుకోవాలని, ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా, ఓటు విశిష్టతను తెలుసుకొని వినియోగించుకోవాలన్నారు. సిగ్నేచర్ క్యాంపెన్‌లో భాగంగా జిల్లా కలెక్టర్, తదితరులు బోర్డుపై సంతకం చేయడం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఐ.ఆర్ కృష్ణం రాజు, ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ వై.దుర్గా కిషోర్, తహశీల్దారు వై.రవికుమార్, ఎలక్షన్స్ డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికడదాం
జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి

విశాలాంధ్ర-ఏలూరు: సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వివక్ష పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం స్థానిక గిరిజన భవన్ లో బేటీ బచావో-బేటి పఢావో (ఆడపిల్లలను బతికిద్దాం- ఆడపిల్లలను చదివిద్దాం) వర్క్ షాప్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వర్క్ షాప్ ను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ భారతదేశంలో బాలికల సంక్షేమం కోసం వారి చదువులకోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బేటీ బచావో-బేటీ పఢావో పథకంపై అవగాహన కల్పించాలన్నారు. నేటి సమాజంలో మహిళలే పైచేయిగా ఉన్నారని అన్నారు. బాల్యవివాహాలు నిరోధించడానికి ప్రతి ఇంటికి బాల్యవివాహాల స్టిక్కర్లను అంటించడానికి సిద్ధం చేసిన స్టిక్కర్లను జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. భేటీ బచావో -బేటి పడావో పై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, డిఐఓ శ్యామ్ సుందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, శిశుగృహ మేనేజరు భార్గవి, సిడిపివోలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాల యం వద్ద 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లకు జంగారెడ్డి గూడెం డివిజనల్ రెవెన్యూ అధికారి అద్దయ్య సన్మానం నిర్వ హించారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులకు ఓటు విలువ, బాధ్యత తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. నాగమణి, డిప్యూటీ తహసీల్దార్ అశోక్ కుమార్, ఆర్ఐ. మణిదివ్య, వీఆర్వో అడపా రామ్మోహన్, కార్యాలయ సిబ్బంది, సీనియర్ ఓటర్లు, యువత పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-నరసాపురం: గ్రామీణ, పట్టణాలలో సచివాల యాల్లో జగనన్న కాలనీలలో, టిడ్కో ఇళ్లకు సంబంధించి రిజిస్ట్రేషన్‌లు జరగనున్నాయి. ఈ మేరకు శిక్షణ కార్యక్ర మాన్ని సచివాలయ సిబ్బందికి, గ్రామ కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు, సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిర్వ హిస్తున్నారు. దీనిపై సచివాలయ సిబ్బందికి రిజిస్ట్రేషన్ లావాదేవీలు, ప్రైమ్ రిజిస్ట్రేషన్, స్థానిక సబ్ రిజిస్టర్ అవగాహన కల్పిస్తున్నారు. గ్రామ కార్యదర్శులు, పట్టణ కార్యదర్శులు జాయింట్ సబ్ రిజిస్టర్‌గా వ్యవహరించనున్నారు. ప్రభుత్వం వారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. దీంతో గత రెండు రోజులుగా స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్టర్ సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి.పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ కంప్యూటరీకరణ ద్వారా అవగాహన కల్పిస్తున్నారు.

ప్రజలతో మమేకమైన కమిషనర్

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: స్థానిక పాతూరు పదో వార్డులో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ అనపర్తి శామ్యూల్ ఆధ్వర్యంలో గురువారం స్పెషల్ డ్రైవ్ నిర్వహిం చారు. ఈ డ్రైవ్‌లో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కరరావు పాల్గొన్నారు. ఇంటిం టికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసు కున్నారు. ప్రధాన సమస్యలైన డ్రైనేజీ, స్ట్రీట్ లైట్లు,వాటర్ సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ మాట్లాడుతూ వార్డులో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. అభివృద్ధి విషయంలో నియోజకవర్గాన్ని ముందు వరుసలో పెట్టడం ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణకే చెల్లిందని, నియోజకవర్గంలో ఉన్న ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఎప్పటికప్పుడు సమీక్ష చేయడం వల్ల నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేవని భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జిలు పెనుగొండ ఆంజనేయులు, అల్లం ధనకొండ, చామన ప్రసాదు, ఆరిమిల్లి రవి, కోడే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బహుళ అక్రమాలు... బడా దోపిడి

- ఏలూరు నగరంలో పేక మేడలు
- నిబంధనలు బేఖాతర్
- నిద్ర నటిస్తున్న టౌన్ ప్లానింగ్
- ప్రభుత్వ ఆదాయానికి గండి

విశాలాంధ్రబ్యూరో-ఏలూరు: అడుగడుగునా.. ఆకాశాన్ని తాకే భవంతులు అడ్డగోలుగా నిర్మించిన బహుళ అంతస్తులు. ఈ నిర్మాణాల వెనుక అంతులేని దోపిడీలు. జిల్లా కేంద్రమన్న భయం లేదు.. ఉన్నతాధికారులు ఉంటారనే కంగారు అసలే లేదు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ గుర్తించిన అక్రమాలపై కూడా వీళ్లకు పట్టదు. నిత్యం 'మామూలు'గా సాగిపోయే.. ఏలూరు నగర టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి "కట్టు" కథలకు.. నిలువెత్తు సాక్ష్యాలు ఈ అడ్డగోలు భవనాలు. అడ్డగోలు సంపాదనకు అలవాటుపడ్డ కొందరు అధికారులు, పర్సంటేజీల కోసం ప్రాకులాడే నేతలూ మాకు డోకా లేదని నిరూపిస్తున్నారు అక్రమ నిర్మాణదారులు. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో ఇప్పుడు టౌన్ ప్లానింగ్ అదుపుతప్పింది. ఎక్కడ చూసినా లెక్కకు మించి అక్రమ కట్టడాలు గాల్లోకి లేస్తున్నాయి. నిబంధనలకు పాతరేసి అనధికార కట్టడాలు మామూలు ముసుగులో దర్జాగా సాగుతున్నాయి. కనీస అనుమతులు తీసుకోకుండానే కొందరు అనధికార భవంతులు నిర్మిస్తున్నారు. రాజకీయ అండతో కొందరు, మామూళ్ల మార్గంలో మరికొందరు ఇష్టారాజ్యంగా భవంతులు నిర్మిస్తూ పోతున్నారు. చాలావరకు నగర ప్రణాళిక విభాగం అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఎవరైనా ఫిర్యాదు చేస్తే నగర పాలక సంస్థ కమిషనర్ ఆదేశాలతో నగరంలో అక్కడక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులు రెండు రోజులు హడావిడి చేస్తారు. నాలుగైదు ఫిర్యాదులు వచ్చిన భవంతులకు మాత్రమే తనిఖీ చేసి చేతులు దులుపుకుంటున్నారని వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. వాటికి అదనంగా నిర్మించిన అంతస్తుకు మొక్కుబడిగా డ్రిల్లింగ్ మిషన్లతో చిల్లులు పెట్టడం, అక్కడితో వారి పని అయిపోయిందన్నట్లు వ్యవహరిస్తున్నారు. మళ్లీ వాటి వైపు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని విమర్శలు ఎక్కువయ్యాయి. అది కూడా దోపిడీ కోసం చేసిన హడావుడిగా అంతా భావిస్తున్నారు. నగరంలో దాదాపు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు ఉన్నాయి. ఫిర్యాదులు వచ్చినవి,వత్తిడులు ఉన్నవి తప్ప మరి అక్రమ నిర్మాణాల వైపు టౌన్ ప్లానింగ్ అధికారులు కన్నెత్తి చూడరు. పోనీ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన వాటిపై వీళ్ల కనీసం తనిఖీలు చేసిన పరిస్థితులు అంతంత మాత్రమే. కొన్ని అపార్ట్మెంట్లు, నిర్మాణాలు, తనిఖీలు చేసి కూడా అంతా గుట్టు చప్పుడు కాకుండానే సాగిపోతాయి. ఇవన్నీ వాళ్ల దోపిడీ కోసం సాగే మొక్కుబడి తనిఖీలు కాబట్టే మీడియాకు కనీసం వివరాలు చెప్పరు.

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి

నగరంలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ కట్టడాలు ఉన్నాయి. అధికారిక లెక్కల ప్రకారం 100 వరకు ఉంటాయని సమాచారం. అనధికారికంగా లెక్కేలేదు. మహానగరంగా విస్తరిస్తున్న ఇక్కడ.. జనాభా రోజు రోజుకు పెరుగుతోంది. నగరంలో నివాసం ఉండాలన్న జనాల ఆశలను ఆసరాగా చేసుకుని అద్దెలు భారీగా పెంచేశారు. దీంతో ఎక్కువమంది అపార్ట్మెంట్ల నిర్మాణం కొనుగోళ్లపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే నిబంధనలకు పాతరేసి 150 నుండి 250 గజాలు లోపు ఉన్న ఇరుకు స్థలాలలోనే బహుళ అంతస్తులు నిర్మిస్తున్నారు. పట్టణ ప్రణాళిక విభాగం నుండి రెసిడెన్షియల్ ప్లాన్ అనుమతులు తీసుకుని వ్యాపార సముదాయాలు నిర్మించుకొని లక్షల్లో వ్యాపారాలు చేసుకుంటున్నారు. చాలా ప్రాంతాల్లో ఈ వ్యవహారాలు నిర్భీతిగా సాగుతున్నాయి. వాటిని నియంత్రించాల్సిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు మామూలు మత్తులో చోద్యం చూస్తున్నట్లు విమర్శలు. నగరంలో అధికారుల అక్రమ కట్టడాలు, ప్లాన్లకు విరుద్ధంగా నిర్మించిన భవనాలైతే లెక్కేలేదు. మామూళ్ల రూపంలో లక్షలు గుంజేస్తున్నారు. దీంతో అక్రమ కట్టడాలు కడితే దానిపై చర్యలు ఉంటాయని తెలిసి కూడా దర్జాగా అక్రమార్కులు వాటిని కట్టుకుపోతున్నారు.

రాజకీయ నాయకుల వత్తిళ్లు

తాజాగా నిర్మిస్తున్న, నిర్మించిన నిర్మాణాలపై ఎక్కువ శాతం రాజకీయ నాయకుల సిఫారసు చేసిన భవనాలు కావడంతో చర్యలు తీసుకోని పరిస్థితులు ఉన్నాయి. ఒకవేళ చర్యలు చేపట్టినా బదిలీ వేటు తప్పదు. దీంతో మాకెందుకులే అనే ధోరణితో తనిఖీలకు దూరంగా ఉంటున్నారు. జిల్లా యంత్రాంగం ఇప్పటికైనా మేల్కొని అక్రమ కట్టడాల భరతం పడితే ప్రభుత్వ ఆదాయం పెరిగే అవకాశం ఉంది.

రూ.42 లక్షలతో సిసి రోడ్లు ప్రారంభం

విశాలాంధ్ర - కైకలూరు :మండలంలోని పల్లివాడలో రూ.42.4 లక్షల నిధులతో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేబోయిన వీర్రాజు, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, ఏఎంసి వైస్ చైర్మన్ ఉచ్చుల చిన రాజు, సర్పంచ్ దుట్టా మణి, ఎంపీటీసీ సాదు కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఏటిగట్టు పనుల్లో అవినీతిపై నిగ్గు తేల్చకపోతే నిరాహారదీక్ష చేపడతా

విశాలాంధ్ర-నరసాపురం: నరసాపురం ఏటిగట్టు పనులలో జరిగిన అవినీతిపై నిజా నిజాలు నిగ్గు తేల్చకపోతే నిరాహార దీక్ష చేపడతానని మాజీ శాసనసభ్యులు బందారు మాధవ నాయుడు తెలిపారు. పొన్నపల్లిలో జరుగుతున్న ఏటిగట్టు పనులను గురువారం నరసాపురం మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు మాట్లాడుతూ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు ఏటిగట్టు పనులను బినామీ కాంట్రాక్టర్ పేరుతో నిర్వహిస్తూ రూ.కోట్లు అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఏటిగట్టు పనుల్లో అవినీతి జరిగిందని విజిలెన్స్, ఉన్నత అధికారులకు వరకు ఫిర్యాదు చేసినా ఏ ఒక్క ఉన్నతాధికారి కూడా పట్టించుకోలేదంటే చీఫ్ విప్ ముదునూరి ప్రమేయం ఏ మేరకు ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. పనుల్లో జరిగిన అవినీతి, నాణ్యత లోపం తేల్చకుండా పనులు చేస్తూ మరోసారి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ పనుల్లో జరిగిన అవకతవకలపై గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఏటి గట్టు పనుల నాణ్యత లోపం పై విజిలెన్స్, ఉన్నత అధికారులు స్పందించక పోతే ఫిబ్రవరి ఒకటి నుండి ఏటిగట్టు పనులు లో జరిగిన అవినీతి పై ఉద్యమిస్తాం అని మాజీ ఎమ్మెల్యే బందారు మాధవ నాయుడు హెచ్చరించారు.

సెంట్రల్ జైలును సందర్శించిన డీఎన్నార్ న్యాయ కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర -భీమవరం: క్షేత్ర కృషిలో భాగంగా డీఎన్నార్ న్యాయ కళాశాల విద్యార్థులు రాజమండ్రి సెంట్రల్ జైలును సందర్శించి అధ్యయనం చేశారు. సెంట్రల్ జైలు సూపరిం టెండెంట్ ఎస్. రాహుల్ విద్యార్థులకు స్వాగతం పలికి పలు విభాగాల తీరుతెన్ను లను వివరించారు. ఖైదీలకు, ముద్దాయిలకు ఆరోగ్య సదుపాయాలను వివరించి ఆసుపత్రిలోని విభాగాలను చూపించారు. అనంతరం భోజన శాలను, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ద్వారా అందుతున్న సౌకర్యాలను సందర్శించారు. ఖైదీ లపై ఎటువంటి వివక్షత లేకుండా అందరినీ సమాన భావనతో చూడటం జరుగుతుందని, ఖైదీలకు వారి వృత్తికి తగ్గ పనిని చేయించడం నగదు ఇవ్వటం జరుగుతుందని సూపరింటెండెంట్ వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.రఘురాం, అధ్యాపకులు చెల్లబోయిన రంగారావు, అశోక్, ఎం. చిత్రభాను, విద్యార్థులు చౌదరి, వాణి, స్వర్ణ , మంజు, స్వాతి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలని 30న నిరసన దీక్ష

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: చింతలపూడి ఎత్తిపోతల పథకం ఫేజ్ 1,2 పూర్తి చేయాలని కోరుతూ నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఈనెల 30న చేపట్టనున్న నిరసన దీక్షను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నూజివీడు నియోజకవర్గం గురువారం ప్రకటనలో కోరింది. ప్రభుత్వ నిర్లక్ష్య, భూ అభివృద్ధి నిరోధక, రైతు వ్యతిరేక చర్యలను నిరసిస్తూ మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించు కుని చేపట్టనున్న దీక్షను విజయవంతం చేసేందుకుగాను నియోజకవర్గ వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో రైతులు పాల్గొనాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పిలుపునిచ్చింది.

పాస్‌పోర్టు పోయినది

బాలం శ్రీమ, తండ్రి : బాలం ముత్యాల రావు, డోర్ నెం.4-151ఠు వెంప గ్రామం, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, అనునేను ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నేను ఒరిజినల్ పాస్‌పోర్టు (నెం.K9231732గలది) కలిగి ఉన్నాను. ది.21.12.2023 తేదీన సదరు పాస్‌పోర్టును ఒక కవరులో పెట్టుకుని రెన్యూవల్ నిమిత్తం ఆన్‌లైన్ చేయించుకొనుటకు నర్సాపురం వెళ్ళి అక్కడ నుండి రుస్తుంబాదకు ఆటోలో వెళ్తుండగా మార్గమధ్యలో సదరు పాస్‌పోర్టు పెట్టిన కవరు జారిపడిపోయినది. ఎంతవెదికినను దొరకలేదు. కావున ఎవరికైనను దొరికిన యెడల పైన తెలిపిన చిరునామాకు అందజేయగలరు.

ఫోన్ : 9666104344

భూ యాజమాన్య హక్కు చట్టం రద్దు చేయాలి
సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: భూ యాజమాన్య హక్కు చట్టం 2022ను రద్దు చేయాలని, చట్టం అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్లు 512, 630లను తక్షణమే రద్దు చేయాలని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూ యాజమాన్య హక్కు చట్టం 2022ను రద్దు చేయాలని ఏలూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు వద్ద న్యాయవాదులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష 24రోజు గురువారం సిపిఐ, ఏఐటియుసి, బీకేఎంయు నాయకులు సందర్శించి న్యాయవాదుల దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం కనుసన్నలలో పనిచేస్తున్న నీతి ఆయోగ్ ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడానికి పూనుకొని భూ యాజమాన్య హక్కు చట్టం 2002ను తీసుకొచ్చిందని చైతన్య విమర్శించారు. ఈ చట్టం వల్ల సన్న,చిన్నకారు రైతులకు, పేద ప్రజలకు తీవ్ర అన్యాయం, నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. భూస్వాములకు కార్పొరేట్ వ్యక్తులకు అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ నాయకులకు పేద ప్రజల భూముల్ని అప్పగించడం కోసం భూ యాజమాన్య హక్కు చట్టము 2022 ను ప్రభుత్వం తీసుకొచ్చిందని ఆయన అన్నారు. ఈ చట్టం వల్ల న్యాయవాదులకు మాత్రమే అన్యాయం జరగదని, యావన్మంది ప్రజానీకానికి అన్యాయం జరుగుతుందని కృష్ణ చైతన్య తెలిపారు. ఏఐటీయుసి జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసడాంగే, బి కే ఎం యు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఐ ఏ ఎల్ జిల్లా నాయకులు బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జీవో నెంబర్ 512ను, 630ను రద్దుచేయాలన్నారు. 2022 భూ యాజమాన్య హక్కు చట్టమును అమలు చేయొద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు, పాల్గొన్నారు.

మద్యాన్ని నిషేధించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : అనేక అనర్థాలకు కారణమైన మద్యాన్ని నిషేధించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యు) ఏలూరు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వరక శ్యామల, మన్నవ యామిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మద్యపాన నిషేధం అమలు చేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద జంగారెడ్డిగూడెం ఆర్డీవో అద్దయ్య కు , తహసీల్దార్ పి.నాగమణికి మహిళలతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మన్నవ యామిని మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం ఏరులై ప్రవహిస్తున్నదని అన్నారు. దీనివలన అనేక కుటుంబాలు అనారోగ్యాల బారిన పడి దుర్భర పరిస్థితులు అనుభవిస్తున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్ అధికారంలోకి రాగానే మద్యపానాన్ని నిషేధిస్తా మని నమ్మబలికి ఓట్లు గడించి గద్దెనెక్కిన తరువాత మద్యపాన నిషేధం మాటనే మరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయం ప్రభుత్వ ఖజానా నింపుకోవడానికి ప్రధాన ఆదాయ వనరుగా చూస్తున్నారని తెలిపారు. జిల్లా అధ్యక్షురాలు వరక శ్యామల మాట్లాడుతూ మద్యం బారిన పడి ప్రాణాలు పోగొట్టుకున్న కుటుంబాలు రాష్ట్రంలో అనేకం ఉన్నాయని అన్నారు. బతుకు బండిని ఈడ్చడం కోసం మహిళలు సతమతమవుతున్నారని తమ జీవితాలను బుగ్గిపాలు చేస్తున్న మద్యాన్ని ఎత్తివేయాలని, మద్యం నియంత్రణ ద్వారా మహిళల జీవితాలలో మార్పులు తెస్తామన్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు ఎల్లిబోయిన లక్ష్మి, మండల కార్యదర్శి షేక్ సైదాని, ఆకుల విశాలాక్షి, అయినపూడి పార్వతి, దొరెపల్లి సుజాత, తొంట మరియమ్మ, షేక్ ఆశ, షేక్ షాకీలా, బిరదా చిన్నారి, మిండియాల రాజేశ్వరి, సుంకరి వెంకటలక్ష్మి, బల్లె అచీయమ్మ, సంపంగి లక్ష్మి,పాల్గొన్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే మద్యంపై యుద్ధం చలో విజయవాడ కార్యక్రమాన్ని మహిళలంతా విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి మన్నవ యామిని పిలుపునిచ్చారు. కొయ్యలగూడెం పట్టణంలో మహిళలతో కలిసి ఆమె మద్యంపై యుద్ధం చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం నియంత్రణ ద్వారా మహిళల జీవితాలలో మార్పులు తెస్తామన్న జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని అన్నారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా చూడరాదని అనేక అనర్థాలకు కారణమైన మద్యాన్ని నిషేధించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఈ నెల 31వ తేదీన మద్యంపై యుద్ధం అంటూ విజయవాడలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు వరక శ్యామల, మండల మహిళా అధ్యక్షురాలు ఎల్లిబోయిన లక్ష్మి, మండల కార్యదర్శి షేక్ సైదాని, ఆకుల విశాలాక్షి, అయినపూడి పార్వతి, దొరెపల్లి సుజాత, తొంట మరియమ్మ, షేక్ ఆశ, షేక్ షాకీలా, బిరదా చిన్నారి, మిండియాల రాజేశ్వరి, సుంకరి వెంకటలక్ష్మి, బల్లె అచీయమ్మ, సంపంగి లక్ష్మి పాల్గొన్నారు.

కొత్తగూడెం పాఠశాలకు బీరువా బహూకరణ

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు కొత్తగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీగా పనిచేస్తున్న కేవీ లక్ష్మీ తండ్రి జ్ఞాపకార్థం వారి తల్లి కర్రి లక్ష్మి పాఠశాలకు పదివేల విలువైన బీరువా అందజేశారు. ఈ విషయాన్ని గురువారం ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు తెలియజేశారు. లక్ష్మీ టీచర్‌ను పాఠశాల సిబ్బంది, పాఠశాల యాజమాన్య కమిటీ అభినందించారు.

ఓటు హక్కు వినియోగించుకోవడం పౌరుని బాధ్యత
కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్క పౌరుని బాధ్యతని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు హాలులో గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని జ్యోతిని వెలిగించి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దవన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు వజ్రాయుధమని, ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్తమ నాయకత్వాన్ని ఎన్నుకోవాలన్నారు. గతంలో ఎన్నికలలో 50 శాతం మంది మాత్రమే తమ ఓటు హక్కును వినియోగించుకునేవారని, ఓటు నమోదు వయస్సును 21 నుండి 18 సంవత్సరాలకు తగ్గించడం, ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటు నమోదు కార్యకమాలు ముమ్మరంగా జరగడంతో 60 నుండి 65 శాతం వరకు పోలింగ్ జరుగుతున్నదన్నారు. జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఉత్తమమైన పాలన మూల స్తంభం వంటిదని, అందుకు ప్రతీ ఒక్కరూ ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా తమ ఓటు హక్కును వినియోగించుకుని ఉత్తమ నాయకులను ఎన్నుకోవాలన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతీ యువత ఓటరుగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్. వెంకట కృష్ణ, గృహనిర్మాణ శాఖ పీడీ కె. రవికుమార్, డిఆర్‌డిఏ పీడీ విజయరాజు, తహసీల్దార్ సోమశేఖర్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఆర్టీసీ పి .ఆర్.ఓ , నరసింహారావు వ్యవహరించారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-నరసాపురం: ఓటు హక్కు విలువను, బాధ్యతను ప్రతి పౌరుడు తెలుసుకుని ఓటును వినియోగించు కోవాలని నరసాపురం ఆర్డీవో అచ్యుత అంబరీష్ అన్నారు.జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా గురువారం ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీవో అచ్యుత అంబరీష్ ముఖ్యఅతిథిగా పాల్గొని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావుతో కలిసి ర్యాలీను జెండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఆర్డీవో కార్యాలయం నుండి ప్రధాన జాతీయ రహదారిమీదుగా వెళ్లి థామస్ బ్రిడ్జి వద్ద మానవహారం నిర్వహించి ఓటు హక్కు అవగాహనపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో అచ్యుత అంబరీష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25వ తేదీన భారతదేశ వ్యాప్తంగా ఓటర్ల దినోత్సవం ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల ప్రకారం జరుపుకుంటున్నామన్నారు. ఓటు హక్కు పైన ప్రజాస్వామ్య వ్యవస్థ పైన ప్రజలకు విద్యార్థులకు అవగాహన కలిగించే విధంగా ఈ అవగాహన ర్యాలీను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సయ్యద్ మౌలానా పజిల్, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు,ఎంపీడీవో ఎం.వి.రమణారావు, డి.టి నాగదేవి, మున్సిపల్, రెవిన్యూ శాఖ సిబ్బంది సూర్య కాలేజీ, లెనిన్ హైస్కూల్, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట

విశాలాంధ్ర -భీమవరం టౌన్ : రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ పెద్ద పీట వేసారని, ఇందులో భాగంగా గత నాలుగు న్నర ఏళ్లుగా భీమవరం నియోజకవర్గాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. రాయలం గ్రామంలో రూ.5 కోట్ల 47 లక్షల నిధులతో నిర్మించిన సిసి రోడ్లను, డ్రైన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం మరికొన్ని అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడారు. నాడు నేడు కూడా భీమవరం నియోజవర్గం తన పరిపాలనలోనే పెద్ద ఎత్తున అభివృద్ధి జరిగిందని, ప్రస్తుతం ఇంకా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ముందుగా రాయలం గ్రామంలో ఆంజనేయస్వామి గుడి వద్ద నుండి ఆ గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు ప్రారంభించి ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ ఒక ప్రక్క అభివృద్ధికి, మరో ప్రక్క సంక్షేమానికి పెద్ద ఎత్తున నిధులు వెచ్చించి ప్రతి గ్రామాన్ని, పట్టణాన్ని కూడా ప్రజలు కోరుకునే విధంగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సహకారంతో 126 ఎకరాల భూమిని సేకరించి తొమ్మిది కోట్ల నిధులతో 60 ఎకరాలలో భారీ మంచినీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించు కున్నట్టు తెలిపారు. తాడేరు రోడ్లో 11 ఎకరాలలో 700 గృహాలను ఇందిరమ్మ కాలనీ పేరుతో నిర్మించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన సీడ్ అందించాలి

విశాలాంధ్ర -భీమవరం టౌన్ :రైతులకు నాణ్యమైన సీడ్ అందించాలని ఆంధ్రప్రదేశ్ శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్ గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం బైపాస్ రోడ్ లో రాయల్ హేచెరీస్ సంస్థను ఆంధ్రప్రదేశ్ శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు, ఉండి ఇన్ ఛార్జ్, డిసిసిబి చైర్మన్ పివిఎల్ నరసింహారాజు ప్రారంభించారు. రాయల్ హేచెరీస్ సంస్థ కాల్ రాజ్ మధులగన్ గోవింద్ (చెన్నై), సందీప్ వర్మ, సత్యనారయణ, వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ 1998లో చెన్నైలో ప్రారంభించినట్టు తెలిపారు ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహారాజు, మండల అధ్యక్షులు తిరుమాని ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ బూత్ స్థాయి అధికారిగా భాస్కర్

విశాలాంధ్ర- ఉంగుటూరు : ఉంగుటూరు మండలం అక్కుపల్లి గోకవరం వీఆర్వో ఎంవిఎస్ భాస్కర్ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ బూత్ స్థాయి అధికారిగా (బిఎల్ఓ పిఎస్.09 ఏ.గోక వరం) ఎంపికయ్యారు. గురువారం విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా భాస్కర్ మెమెంటో, సర్టిఫికేట్, రూ.10,000 నగదు బహుమతి అందుకున్నారు. భాస్కర్‌ను తహసీల్దార్ ఏవీ రమణారావు, డిప్యూటీ తహసీల్దార్ బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, డీటీలు పోతురాజు, సాయి రమేష్, మండలంలో విఆర్వోలు తదితరులు అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ అందరి సహకారంతోనే తాను గవర్నర్ చేతుల మీదుగా మెమెంటో అందుకున్నానని అన్నారు.

మహిళా ద్రోహి సీఎం జగన్

విశాలాంధ్ర - పాలకొల్లు: రాష్ట్రంలో మహిళా ద్రోహి సీఎం జగన్ అని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. గురువారం పాలకొల్లులో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, మహిళలను జగన్ ఏ విధంగా మోసం చేశాడో దగా చేశాడో వివరించారు. అధికారం కోసం జగన్ కు పచ్చి అబద్ధాలు ఆడడం అలవాటు అయిపోయిందన్నారు. నోరు తెరిస్తే అక్క చెల్లెళ్లు అని కల్లబొల్లి మాటలు చెప్పే జగన్, ఆచరణలో మహిళలను నిట్టనిలువునా మోసం చేస్తున్నాడని ఎమ్మెల్యే ఆరోపించారు.

విద్యార్థులకు ట్యాబు, స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-పెంటపాడు: మండలంలోని ప్రభుత్వ పోస్ట్ బేసిక్ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు టాబ్స్,10 వ తరగతి విద్యార్థులకు ట్యాబు లు,స్టడీ మెటీరియల్ గురువారం పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు అరుణ అధ్యక్షతన పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ -1 శ్రీనివాస్, ఎంఈఓ- 2, టీవీ రామకృష్ణ, గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఎంపీటీసీ-3 రెడ్డి సూరిబాబు, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి , పేరెంట్స్ కమిటీ చైర్మన్ కళింగ లక్ష్మణరావు, వైకాపా జిల్లా కార్యదర్శి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ విద్యా రంగానికి పెద్దపీట వేశారన్నారు. విద్యార్థుల చదువు కొరకు ప్రభుత్వమే ఉచితంగా పుస్తకాలు, బూట్లు, బ్యాగులు, ఇస్తుందని, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ ట్యాబుల ద్వారా విద్యార్థులు ఆన్లైన్ క్లాసులను సులువుగా నేర్చుకోవడానికి వీలపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తాడేపల్లి ఈశ్వరరావు,జయబాబు, యు. రాజు, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో సునీత సేవలు అభినందనీయం

విశాలాంధ్ర -భీమడోలు : జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన భీమడోలు పంచాయతీ సర్పంచ్ పాము సునీత మాన్ సింగ్ అందరికి ఆదర్శ మని జిల్లా కలెక్టర్ యస్ కె భరత్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆమెను కలెక్టర్, జిల్లా అధికారులు సన్మానించారు. గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ చూపించిన చొరవ అభినందనీయమని అన్నారు.

మహిళలను మోసగించిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర-తణుకు: వైసీపీ ప్రభు త్వం అధికారంలోకి వచ్చి నాలుగు న్నర సంవత్సరాలుగా మహిళలను కల్లబొల్లి కబుర్లతో అబద్ధపు ప్రచారాలతో మోసం చేస్తున్నదని తెదేపా తణుకు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. గురువారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జీతాలు పెంచమని వేడుకున్న అంగన్వాడీలపై కక్షకట్టి ఉక్కుపాదం మోపారన్నారు. ఆసరా కింద మహిళలను ఉద్ధరిస్తాననడం సిగ్గుమాలిన చర్య అన్నారు. అంతర్జాతీయ వేదికలపై మహిళల్ని నిలబెట్టిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి తామారపు రమణమ్మ, పట్టణ మహిళా అధ్యక్షురాలు కుప్పాల ఇందిరాదేవి, తదితరులు పాల్గొన్నారు.

పెంటపాడు ఎస్ఐగా మోహన్‌రావు బాధ్యతలు

విశాలాంధ్ర - పెంటపాడు: పెంటపాడు ఎస్.ఐ.గా బి.మోహన్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఉన్న ఎస్ఐ డి. హరికృష్ణ ను వి ఆర్ కు బదిలీ చేశారు. భీమవరం రూరల్ లో పని చేస్తున్న మోహన్ రావు పెంటపాడుకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతలు పరిరక్షణకు, మహిళా సంరక్షణకు కృషి చేస్తానన్నారు. గంజాయి,మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపుతానని, కోడిపందాలు జూదం పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు.

భారీగా తెలంగాణ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - వేలేరుపాడు : మండలంలోని కట్కూరు లో అక్రమంగా భారీగా విక్రయిస్తున్న తెలంగాణ మద్యాన్ని కుక్కునూరు సి ఐ శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ శాఖ గురువారం పట్టుకుంది. ఆ గ్రామానికి చెందిన ముత్తు పోయిన రాంబాబు అనే వ్యక్తి తెలంగాణ రాష్ట్రం నుంచి మద్యం తెచ్చి అధిక ధరలకు అమ్ముతున్నాడని తెలిపారు. అతని కిరాణా దుకాణంలో తనిఖీలు నిర్వహించగా ఇంటి లోపల మెన్షన్ హౌస్ 144, ఓఏబి 120, బీరు 371 మద్యం సీసాలు దొరికాయనన్నారు. వాటి విలువ 99,440 రూపాయలుగా ఉంటుందన్నారు. స్థానిక ఎస్సై లక్ష్మీనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఓటు ప్రాథమిక హక్కు

విశాలాంధ్ర - పెంటపాడు: ఓటు ప్రాథమిక హక్కు అని ఎన్నికల రిటర్నింగ్ అధికారి దుర్గేష్ అన్నారు. గురువారం జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ సమావేశ మందిరంలో ఓటర్ల హక్కుపై మండల తహసీల్దార్ జీవి శేషగిరి అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దుర్గేష్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ సమగ్రతను కాపాడవలసిన బాధ్యత ఓటు హక్కు గల ప్రతి పౌరునిపై ఉందన్నారు. ఓటుహక్కు, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఓటు విలువ బాధ్యతను తెలియజేస్తూ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తాడేపల్లి సూర్య కళ, ఎంపీటీసీ-3 రెడ్డి సూరిబాబు, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, డి ఆర్ జి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వరరావు, వీఆర్వో ప్రశాంతి, లెక్చరర్స్ జాన్ బాబు, వైకాపా నాయకులు దేవాబత్తుల బాబీ, కొలుపూరి శివ కిరణ్, సీనియర్ ఓటర్లు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఓటే వజ్రాయుధం

విశాలాంధ్ర- చాట్రాయి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ నాయకులు పోలవరం పిఎస్సిఎస్ చైర్పర్సన్ చెలికాని బాబ్జి కోరారు. గురువారం మండలం లోని పోలవరం గ్రామంలో జాతీయ వాటర్ దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు.

ఓటు గొప్ప హక్కు : ఓటు హక్కు సువిశాల ప్రజాస్వామ్య భారత దేశంలో చాలా గొప్ప హక్కు అని చాట్రాయి గ్రామపంచాయతీ సర్పంచ్ దామెర ఉషా తెలిపారు. గురువారం చాట్రాయి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ ఓటర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రజాస్వామ్య భారతదేశంలో పేద గొప్ప తారతమ్యాలు లేకుండా సమానత్వం కలిగిన హక్కు ఓటు హక్కు అని ప్రభుత్వ పాలకులను ఉంచా ప్రసాద్ లన్న దించాలన్న ఓటు ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. చాట్రాయి ఎంపీటీసీ శంకు శివకుమారి ఎంపిడిఓ దుర్గా ప్రసాద్ ఎంఈఓ బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం

విశాలాంధ్ర-ఆచంట: కొడమంచిలి గ్రామ సచివాలయంలో మండల చాంబర్ అధ్యక్షులు సుంకర సీతారామ్ ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీతారామ్ మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదన్నారు. అందరూ ఓటు వినియోగించుకోవాలని, రాబోయే ఎన్నికల్లో సరైన నాయకుడిని ఎన్నుకోవడానికి ఉపయోగించండి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో భాగంగా సీనియర్ ఓటర్లు నెక్కంటి రాజశేఖర్, వట్టి ముత్యాలు,పాతం ఎట్టి సుబ్బారావు లను సన్మానించారు.

రక్షిత మంచినీటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విశాలాంధ్ర-పోడూరు: పాలకొల్లు నియోజకవర్గ పరిధిలోని పోడూరు మండలంలోని ఎనిమిది గ్రామాలలో 20 ఆవాస ప్రాంతాలకు మంజూరైన రక్షిత మంచినీటి పథకాల పైప్ లైన్ల విస్తరణ పనులకు పాలకొల్లు నియోజకవర్గ వైసిపి కన్వీనర్ గుడాల గోపి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నిధుల నుండి మంజూరైన పది కోట్ల రూపాయల వ్యయంతో ఈ విస్తరణ పనులు చేపట్టడం జరుగుతున్నదన్నారు. జడ్పిటిసి గుంటూరి పెద్దిరాజు గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి,సొసైటీ డైరెక్టర్ డిటిడిసి బాబు, డీసీసీబీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు వైసిపి మండల కన్వీనర్ పితాని చిన్నా ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ తదితరులు పాల్గొన్నారు.

భువనేశ్వరుని కలిసిన రాజ్యలక్ష్మి

విశాలాంధ్ర-నరసాపురం: తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి భువనేశ్వరి" నిజం గెలవాలి" కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పర్యటిస్తున్న సందర్భంగా వారిని రాజోలు నియోజక వర్గం, శివకోటిలో డాక్టర్ రాజ్యలక్ష్మి శిరిగినీడి రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు, పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి కలిశారు. ఈ కార్యక్రమంలో బోరా చిన్నాయమ్మ, చల్లా పద్మావతి, బొమ్మిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం రూరల్: విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. ఏపీ నిట్ లో చదువుతున్న బీటెక్, ఎంటెక్ విద్యార్థులకు ఎంబీఏ కోర్సుపై గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ తమ విద్యా సంస్థలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందిస్తున్నామని తెలిపారు. విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ (ఐఐఎం) ఏపీ నిట్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యారులకు క్యాట్ ప్రవేశ పరీక్ష రాయకుండానే ఎంబీఏ, డిప్లొమా ఇన్ మేనేజ్మెంట్ కోర్సులలో చదువుకునే సువర్ణ అవకాశాన్ని కల్పిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఐఐఎం ఆచార్యుడు షమీమ్ మాట్లాడుతూ ఇంజినీరింగ్ తోపాటు ఎంబీఏ చదివిన విద్యార్థులకు ఎన్నో ఉద్యోగ అవకాశాలున్నాయని, వాటిని అందిపుచ్చుకునే స్థాయికి విద్యార్థులు ఎదగాలని వివరించారు. అనంతరం విద్యారుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ లు డాక్టర్ జీబి వీరేష్ కుమార్, డాక్టర్ కురుమయ్య, ఆచార్యులు డాక్టర్ సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ ఓటర్లకు సన్మానం

విశాలాంధ్ర- ఉంగుటూరు: 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఉంగు టూరు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఉంగుటూరు ఎంపీడీవో ప్రేమన్విత మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం ఒక పండగ లాంటిది అన్నారు. తొలుత డిప్యూటీ తహసిల్దార్ వడ్డేపల్లి దుర్గాప్రసాద్ ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఏడుగురు సీనియర్ ఓటర్లను శాలువా కప్పి సన్మానించారు. జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు అధికారులు బహుమతులు చేశారు. కార్యక్రమంలో డీటీలు సాయి రమేష్ లు , పోతురాజు, ఆర్ఐ సత్యనారాయణ, బూత్ లెవెల్ అధికారులు, వీఆర్వోలు,గ్రామ సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు నెరవేర్చాం

విశాలాంధ్ర-ఆగిరిపల్లి : ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చామని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు తెలిపారు. మండలంలోని జడ్పీ హై స్కూల్‌లో జరిగిన వై.యెస్ ఆర్ ఆసరా నాల్గవ విడత సంబరాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరుసగా 4 వ విడతగా నూజివీడు నియోజకవర్గం ఆగిరిపల్లి మండలంలో 1237 స్వయం సహాయక సంఘా లకు రూ. 12 కోట్ల 55 లక్షల67 వేల 440లు 4 వ విడత కింద జమ చెయ్యటం జరిగిందని ప్రతాప్ వెంకట అప్పారావు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆగిరిపల్లి మండలం నాయకులు ,కార్యకర్తలు ,డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

నేడు పరకాల ట్రస్ట్ సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర-పోడూరు: భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కవిటంలో పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్ వెల్లడించారు. కవిటంలోని పరకాల ట్రస్ట్ భవనం వద్ద ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ట్రస్ట్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు.

ట్రస్ట్ ఇటీవలి కాలంలో చేసిన సేవా కార్యక్రమాలను అయన వివరించారు. పరకాల ట్రస్ట్ భవనం వద్ద జరిగే రిపబ్లిక్ దినోత్సవ వేడుకలలో స్థానిక పాఠశాలల విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు అందించటం జరుగుతుందన్నారు. ట్రస్ట్ నిర్వహిస్తున్న ఉచిత హెూమియో ఆసుపత్రి వద్ద 200 మందికి రోగ నిరోధక మాత్రల పాకెట్స్ ఉచితంగా ఇవ్వటం జరుగుతుందన్నారు. పరకాల ట్రస్ట్ కార్యదర్శి పరకాల రమేష్ బాబు ట్రస్ట్ పరకాల రాజేశ్వరరావు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

టీడీపీతోనే బీసీలకు భరోసా

విశాలాంధ్ర-మండవల్లి: టీడీపీతోనే బీసీలకు భరోసా వస్తుందని కైకలూరు నియోజకవర్గ పరిశీలకులు మెంటే పార్థసారథి అన్నారు. మండలంలోని లింగాల గ్రామంలో గురువారం టిడిపి నాయకుడు మండవల్లి మండల అధ్యక్షులు నారగాని వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జయహెూ బీసీ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్థసారథి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా భరోసా ఇచ్చేందుకు టిడిపి-జనసేన జయహెూ బీసీ కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. రాష్ట్ర గౌడ అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు అన్ని విధాల న్యాయం జరిగిందన్నారు. గతంలో టిడిపి బీసీలకు బీసీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ లోన్లు ఇచ్చేవారన్నారు. ప్రస్తుతం ఆ కార్పొరేషన్ నిధులన్నీ పక్కదారి పట్టాయని ఆరోపించారు. రాజకీయంగా, పథకాల అమలులో బీసీలకు చంద్రబాబు పెద్దపేట వేసిందని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, టిడిపి నాయకులు బొమ్మనబోయిన విజయలక్ష్మి, తలారి రాజేష్, వీరవల్లి శివయ్య, బివి రావు, వి.నరసింహారావు, కొడాలి వినోద్, పి.వెంకట్ నాయకులు కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

రావిచర్లలో ఓటర్లకు సన్మానం

విశాలాంధ్ర - నూజివీడు టౌన్: 14వ జాతీయ ఓటర్స్ డే పురస్కరించుకుని మండలంలోని రావిచర్ల గ్రామంలో గురువారం వయోవృద్ధ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు సాంకేతిక నైపుణ్యంతో ఎలా వినియోగించుకోవాలో కాపా వివరించారు.

గణతంత్ర భారతం

విశాలాంధ్ర-దేవరపల్లి: తూ.గో.జిల్లా దేవరపల్లి మండలం,యర్నగూడెం లోని జూనియర్ కళాశాల విద్యార్థులకు సామాజిక విశ్లేషకులు, కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు "గణ తంత్ర భారతం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుంకవల్లి సత్తిరాజు మాట్లాడుతూ ప్రపంచంలో ఆర్థిక మాంద్యం కొనసాగుతున్నప్పటికీ భారత దేశం తట్టుకుని నిలబడగలగడం విశేషమని పేర్కొన్నారు. దేశ ప్రజల శ్రమశక్తి, యువశక్తి దీనికి కారణమని, భారత దేశానికి యువత ఒక వరమని, యువతకు చదువుతో పాటు, నైపుణ్యత అత్యంత ఆవశ్యకమని వివరించారు. జనవరి 26 వ తేదీన జరిగే 75 వ గణతంత్ర దినోత్సవం దేశ ప్రజల్లో స్ఫూర్తిని నింపాలని ఆశిస్తూ, ఈ సందర్భంగా భారత రాజ్యాంగ మౌలిక స్వరూపం గురించి విద్యార్థులకు కూలంక షంగా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, ఇతర అధ్యాపకులు, యువ విద్యార్థులు పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : విశ్రాంతి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సభ్యులు గురువారం తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు ఎండి ఇబ్రహీం ఖాన్ మాట్లాడుతూ 11వ పిఆర్సిలో తగ్గిన ఎడిషనల్ క్వాంటమ్‌ను యధావిధిగా పునరుద్ధరించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను చెల్లించాలని, 11వ పిఆర్సి ఏరియర్స్ చెల్లించాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో పెద్ద ఎత్తున విశ్రాంతి ఉద్యోగులు ఉన్నారు.

రాష్ట్రంలో ప్రజలు వైసీపీనే గెలిపిస్తారు

విశాలాంధ్ర - ఉప్పలగుప్తం : ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి హైస్కూల్ గ్రౌండ్స్‌లో జరిగిన పొదుపు సంఘాల అక్కచెల్లెమ్మలకు బాసటగా వైయస్ఆర్ ఆసరా 4వ విడత పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు చెక్కును పంపిణీ చేసిన రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ మాట్లాడుతూ నాలుగో విడత 1243 సంఘాలకు మొత్తం సొమ్ము 9 కోట్ల 20 లక్షల 24 వేల 936 రూపాయలు జమ చేశారని తెలిపారు. పుట్టబోయే శిశువు నుండి వృద్ధుల వరకు ప్రతి కుటుంబంలో ఏదో రూపేనా ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు. మండల పార్టీ ప్రెసిడెంట్ బద్రీ బాబ్జి అధ్యక్షులు జరిగిన సభలో జడ్పిటిసి గెడ్డం సంపద రావు, మండల ఎంపీపీ దంగేటి అచ్యుత జానకి, వైయస్సార్ రాష్ట్ర నాయకులు దంగేటి రాంబాబు, సర్పంచుల సమైక్య అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు, రాష్ట్ర ఆర్టికల్చర్ బోర్డు నెంబర్ జున్నూరి వెంకటేశ్వరరావు, మోటూరి సత్యం కాపు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎలిమెంటరీ స్కూల్లో ప్రాంగణంలో ఘనంగా 14వ జాతీయ ఓటర్లు దినోత్సవం సందర్భంగా 1950లో భారత్ ఎన్నికల సంఘం ఈసిఐ స్థాపన దినోత్సవంగా పురస్కరించుకొని ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్లు దినోత్సవం జరుపుకుంటా రని కాకినాడ బీసీ కార్పొరేషన్ ఈడీ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఎన్నికల అధికారి శ్రీనివాసరావు అన్నారు. అనంతరం విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి అల్లూరి సీతారామరాజు సెంటర్లో మానహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. తాసిల్దార్ కార్యాలయం వద్ద ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సీనియర్ సిటీజన్లు సన్మానించారు. ఓటర్ ఐడి కార్డులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంవిఆర్ కుమార్ బాబు, ఎంఈఓ వి రాజుబాబు, ప్రత్తిపాడు ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దారు టి శ్రీనివాసరావు, కే పుణ్యవతి, మినర్వా స్కూల్ అధినేత రమేష్ రాజు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పి గన్నవరంలో : పి గన్నవరంలో గురువారం ఓటర్ల దినోత్సవం మండల తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అధికారులు, కళాశాలల విద్యార్థులు పి గన్నవరం మండల తహశీల్దార్ కార్యాలయం నుండి వరకు ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హరికోటి శాస్త్రి, మండల విద్యాశాఖ అధికారి కోన హెలినా, గ్రేస్ కాలేజ్ సెక్రెటరీ కరస్పాండెంట్ నల్లి చరణ్, ప్రిన్సిపాల్ పివిఆర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ కాంగ్రెస్ చీఫ్‌కు ఘన స్వాగతం

విశాలాంధ్ర - రాజానగరం : ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి ఆ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గ కేంద్రమైన రాజానగరంలోని వైఎస్సార్ విగ్రహానికి గురువారం పూలమాలలు వేసి నివాళు లర్పించారు. విశాఖపట్నం, కాకినాడ సిటీల్లో జరిగిన సభలు,జిల్లాల పర్యటన అనంతరం మార్గ మధ్యలో రాజానగరంలోని నరేంద్రపురం కూడలి వద్ద వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు.దీనిలో భాగంగా జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన తినమర్ డప్పులతో స్వాగతం పలికి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రి పల్లంరాజు,మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,పీసీసీ వర్కింగ్ అధ్యక్షులు సుంకర పద్మశ్రీ ,యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు లక్కీరాజు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిల శేషగిరి,మార్టిన్ లూథర్, అంకం గోపీ, కూరెళ్ళ గంగరాజు, డాక్టర్ వడియర్, ముప్పిడి శ్రీను, దూలం అరుణ్ తేజ, దూలం కిషోర్,తదితర నాయకులను అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద గురువారం జనవరి 25 ఓటర్ల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో కెవివి సత్యనారాయణ, ఎంపీడీవో వెంకట్ రామన్ ఆధ్వర్యంలో మండల అధికారులు అంతా కలిసి ర్యాలీగా బయలుదేరి ఓటు హక్కు యొక్క విశిష్టతను, ప్రాముఖ్యతను గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు. అధికారులంతా మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం ఓటు హక్కు అని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా యువత ఓటు హక్కు పై తల్లిదండ్రులకు వృద్ధులకు అవగాహన కల్పించాలని కోరారు. అనంతరం ఇద్దరు వృద్ధ ఓటర్లను పిలిచి అధికారులంతా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఈ యుపిఆర్డి మూర్తి, ఆర్ఐ సురేష్, ఎంఈఓ నాయక్, మండల అధికారులు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఆధ్వర్యంలో జనరిక్ షాపు

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు కూనపురెడ్డి రాంబాబు ఆధ్వర్యంలో రాజోలు బైపాస్ రోడ్డులో కనక దుర్గ గుడి సమీపంలో ఏర్పాటు చేసిన జనరిక్ మందుల షాపును గురువారం ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ కేంద్రాల ఏర్పాటులో భాగంగా రాజోలు పీఏసీఎస్ జన ఔషధి షాపు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. ఇప్పటికే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ప్రభుత్వం రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై రుణాలు ఇవ్వడమే కాకుండా పెట్రోలు బంకులు ఏర్పటు చేసిందని, జనరిక్ మందుల షాపులను ఏర్పాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఓ ఏ రాధా కృష్ణా రావు, ఎస్‌డిఎల్‌సిఓ ఏసు నాయన, రాజోలు డిసిసిబి మేనేజర్ ఎం స్టీఫెన్, రాజోలు సిఈఓ భాస్కర్, డైరెక్టర్లు కట్టా సత్యనారాయణ, గెద్దం కాశీ రావు, చెల్లింగి ఈశ్వరి, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ఫ్యాషన్ బ్రాండ్ 'రంగీత' స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-కాకినాడ: ప్రముఖ ఫ్యాషన్ బ్రాండ్స్ షోరూమ్ రంగీత కాకినాడలో ఏర్పాటయింది. రిపబ్లిక్ డే పురస్కరించుకొని 'రంగీత' తమ స్టోర్ ను కాకినాడ ఎస్ఆర్ఎంటి మాల్ నందు గురువారం ప్రారంభించారు. భారతీయ నటి మేఘనా లోకేష్ చేతుల మీదుగా జరిగిన ఈ ఈ ఫ్యాషన్ బ్రాండ్ రెండవ అంతస్తు లో ప్రారంభించిన ఈ స్టోర్ రాష్ట్రంలో తమ రెండవ కేంద్రమని స్టెల్లారో బ్రాండ్ సీఈవో హిమాన్షు చక్రభర్తి తెలిపారు. స్టెల్లారో బ్రాండ్స్ క్రింద డైరెక్ట్-టు-కన్స్యూమర్ (డి2సి) భారతీయ ఫ్యాషన్ బ్రాండ్ అయిన రంగిత, తన రెండవ ప్రత్యేకమైన బ్రాండ్ అవుట్‌లెట్‌ను గ్రాండ్ ఓపెనింగ్ ప్రకటించిందన్నారు. దాని ముద్రను ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడకు విస్తరించిందన్నారు. విశాఖపట్నంలోని గాజువాకలో దాని మొదటి స్టోర్ అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, రంగిత ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతాల ఫ్యాషన్ అవసరాలను తీర్చడం ద్వారా తన భౌతిక ఉనికిని విజయవంతంగా విస్తరించిందన్నారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్కేసరి, డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర-తూర్పు గోదావరి: థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్‌ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు. సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్ కుమార్ వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా జీ తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్ని నిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్లి పొందుతారని వివారించారు.

తొర్రేడులో బెస్ట్ ఆగ్రో లైఫ్ ఆధ్వర్యంలో ఫార్మా మీట్

విశాలాంధ్ర-రాజమండ్రి: వ్యవసాయ రసాయన పరిశ్రమలో అగ్రగామి సంస్థ బెస్ట్ ఆగ్రోలైఫ్, ఆంధ్రప్రదేశ్‌లోని తూర్పుగోదావరి జిల్లా లోని తొర్రేడు గ్రామంలో (రాజమండ్రి ప్రాంతం) విజయవంతమైన మెగా ఫార్మర్ మీట్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో 200 మంది ప్రగతిశీల రైతులు పాల్గొన్నారు. ఈ మెగా ఫార్మర్ మీట్ బెస్ట్ ఆగ్రోలైఫ్ యొక్క విస్తృతమైన ఆగ్రో-కెమికల్స్ పోర్ట్‌ఫోలియో గురించి రైతులకు అవగాహన కల్పించింది, వరి సాగు కోసం రూపొందించిన ఉత్పత్తులపై ప్రత్యేక దృష్టి సారించింది. విస్తారా, సిటీజెన్, యాక్సెమాన్ మరియు ట్రైకలర్ లతో సహా కీలక ఉత్పత్తుల ప్రత్యేకతలను తెలిపింది, హాజరైన రైతుల నుండి సానుకూల స్పందనను అందుకుంది. "ఈ మెగా ఫార్మర్ మీట్ విజ్ఞాన మార్పిడికి వేదికగా పనిచేసింది, బెస్ట్ ఆగ్రోలైఫ్ మరియు వ్యవసాయ సమాజం మధ్య బలమైన సంబంధాన్ని పెంపొందించింది. సుసంపన్నమైన భవిష్యత్తు కోసం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను నిర్ధారిస్తూ వినూత్న పరిష్కారాలతో రైతులకు మద్దతు ఇవ్వడానికి కంపెనీ కట్టుబడి ఉందని బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్ నేషనల్ మార్కెటింగ్ మేనేజర్ సారా నర్సయ్య చెప్పారు.

తిరుమల కాలేజీలో ఘనంగా సరస్వతి హోమం

విశాలాంధ్ర- రాజమహేంద్రవరం రూరల్ : కాతేరులో ని తిరుమల విద్యా సంస్థల ఆవరణలో గురువారం నాగబట్ల కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో వింజమురి సుబ్బారావు బృందంచే సరస్వతి హెూమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభట్ల కామేశ్వర శర్మ మాట్లాడుతూ గురువారం, పౌర్ణమి ఒకే రోజు రావడం చాలా విశిష్టమన్నారు. ఈరోజు సరస్వతి అమ్మవారిని పూజించడం చాలా మంచిదని తెలిపారు. తిరుమల విద్యాసంస్థల అకాడమీ డైరెక్టర్ జి.సతీష్ బాబు దంపతులు హెూమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తిరుమల విద్యాసంస్థ ప్రిన్సిపల్ శ్రీహరి, విద్యార్థులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయతర, సిబ్బంది, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు